





T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | గురువారం 29 -05-2025 | సంపుటి ; 01 సంచిక :170 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు ; 08 | వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla


# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్



## ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు


**హైదరాబాద్,మే28(ఆకాంక్ష):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు

మిగతాది 2 లో...

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక
- ఎన్నికను ప్రకటించి..ప్రమాణం చేయించిన వర్ల రామయ్య
- బాబుకు మద్దుతగా పలువురు నామినేషన్లు
- గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ





**కడప, మే28 (ఆకాంక్ష):** తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు

మిగతాది 2 లో...

# రైతులకు కేంద్రం శుభవార్త

## వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు

## వరిపై 69 రూపాయలు పెంచుతూ నిర్ణయం



**న్యూఢిల్లీ,మే28(ఆకాంక్ష):** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది.ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్పీ భారీగా పెంచినట్లు- ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్పీ కోసం రూ.2.7లక్షల కోట్లు- కేటాయిస్తున్నట్లు- తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు- అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- మంత్రి పేర్కొన్నారు.

మిగతాది 2 లో...

# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

## కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు

**గజ్వేల్,మే28(ఆకాంక్ష):** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు



జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం. విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న

మిగతాది 2 లో...

# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు

**హైదరాబాద్,మే28(ఆకాంక్ష)::** మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్

మిగతాది 2 లో...




డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం,

# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

- శానిటేషన్ సిబ్బందిని తొలగింపు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

**హైదరాబాద్,మే28(ఆకాంక్ష):** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు. వీరు టాయిలెట్లు-, తరగతి గదులు శుభ్రం చేసేవారు. గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు-, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా విద్యార్థులే

మిగతాది 2 లో...

# ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

## పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం

## మందకృష్ణ మాదిగా వెల్లడి



**హైదరాబాద్,మే28(ఆకాంక్ష):** వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో

మిగతాది 2 లో...

# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

- లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్,మే 28(ఆకాంక్ష):** అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి



# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్–1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్–1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్–1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు–.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు–న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు– రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు

# సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

**న్యూఢిల్లీ,మే 28(ఆర్ఎన్ఎ):** సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు– బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టు–కోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు– యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.

## కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు–, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు–, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు. వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటు–ంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటు–ంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త



మరోవైపు, ఏపీలోని బద్వేల్– నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధ(ఃుూ) కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్– ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ–సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ– పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు– లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ–వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు–కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్–బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ– అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు– కాంగ్రెస్–బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని కవిత పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాలలోని వాచ్‌మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యాసంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీ–గా ఏర్పడి క్వాలిటీ– చెక్ చేసుకునేవారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా చేయవలసి వస్తుందన్నారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని కవిత పేర్కొన్నారు. ఇక్కడ ఆడియోలో వర్షిని గారు చెప్పిన దాంట్లోనే సమాధానం ఉంది. బోర్డు తుడవడం టాయిలెట్ కడగడం ఒకటి కాదు. మేడం గారి పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా. అది కూడా రెగ్యులర్‌గా. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు– చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ– ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు. దీంతో పాటు– 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు– ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## 12 లక్షలు లంచం డిమాండ్:ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి




**రంగారెడ్డి,మే 28 (ఆకాంక్ష):** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

# పోలవరం భూ నిర్వాసితులను ఆదుకోండి

## గిరిజన, రైతు, కూలీ సంఘాల డిమాండ్



**విజయవాడ, (ఆకాంక్ష):** పోలవరం ప్రాజెక్ట్ భూ నిర్వాసిత బాధితులను ఆదుకోవాలని గిరిజన, రైతు, కూలీ సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశాయి. నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాధీశ్వరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు భూ నిర్వాసిత సమస్య దేశంలోనే ఒక పెద్ద మానవ సంక్షోభమని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 5 లక్షల మంది భూ నిర్వాసితులలో 3 లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులేనన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన ఆదివాసి, గిరిజనులు అడవులు, నదులు, వాగులు వారి నివాస ప్రాంతాల నుంచి గెంటివేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమై 20 సంవత్సరాల గడిచినా నేటికీ భూ నిర్వాసితులకు భూమికి భూమి గానీ, నష్టపరిహారంగానీ ఉపాధి గానీ అందలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కూడు, గూడు, ఉపాధి కోల్పోయి, కనీస మౌలిక వసతులు అందక, దిన దిన గండంగా బతకవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక లక్ష 6 వేల కుటుంబాలలో, కేవలం 13 వేల కుటుంబాలకే కాగితాల మీద పునరావాసం కల్పించబడిందని అవహేళన చేశారు. ఆర్ అండ్ ఆర్ పరిహారాలు పడినప్పటికీ, ఇళ్ల నష్టపరిహారాలు నేటికీ అందలేదన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ కొండ మొదలు పంచాయతీకి చెందిన నేల దోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీలోని మొత్తం 500 కుటుంబాలలో 87 మందికి అన్ని అర్హతలు ఉన్న ఏ నష్టపరిహారాలు నేటికీ అందలేదని నిట్టూర్చారు. ఏ రకమైన ఉపాధి అవకాశాలు లేని నిరుద్యోగ ఆదివాసి, గిరిజన యువకులలో జీవితంపై నైరాశ్యం ఏర్పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి, అటవీ వనర్లే ఆదివాసీల మనుగడకు కీలకమైన ఆధారాలను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలన్నారు. 2015లో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న ఆదివాసీలు, స్టే వేకేట్ చేస్తే 426 ఎకరాలు కొనుగోలు చేసి అప్పగించుతామని హామీ ఇచ్చి, నేటికీ కోర్టును దిక్కరించి అధికారులు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో ప్రభుత్వ హామీతో కోర్టులో నాలుగు కేసులు ఉపసంహరించుకొని, 8 ఏళ్లుగా ఏదురుచూసిన చిల్లిగవ్వ కూడా ఆదివాసీలకు అందించలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. గిరిజనుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం భూమి కొనుగోలుకు 43 కోట్ల రూపాయల కేటాయించిందని, 426 ఎకరాల్లో 167 ఎకరాలు ఇప్పటికే సేకరించిందని, ఈ సీజన్ కైనా భూములను గిరిజనులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమాఖ్య నాయకులు అక్కినేని భవాని ప్రసాద్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల కోల్పోయిన భూ నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. విశ్రాంతి కలెక్టర్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక ఆదివాసి పంచాయతీలను ఏర్పాటు చేసి వారికి సర్వాధికారాలు అప్పగించాలని కోరారు. ఆల్ ఇండియా కిసాన్ సంఘటన్ ఏపీ కన్వీనర్ మరీదు ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూముల కోల్పోయిన రైతులకు, భూ నిర్వాసితులకు భూమికి భూమి ఇస్తామన్నారని, గృహాలు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం 8 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షలు కలిపి 12 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీలను నేటికీ ఏ ప్రభుత్వాలు మారిన అమలు చేయాలేదని విమర్శించారు. కొండ మొదలు గ్రామ సర్పంచ్ వేట్ల విజయ మాట్లాడుతూ కనీసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, కనీసం వాటిని కూడా అమలు చేయట్లేదని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షులు వేట్ల శ్రీరాములు, గిరిజన సంఘం ఉపాధ్యక్షులు కొండా రామిరెడ్డి, గిరిజన, రైతు కూలి సంఘం నాయకులు జోగారావు, సత్యనారాయణ, మడి గంగ, చింతలాడ సోమిరెడ్డి, వేట్ల బాబురావు, తెల్లం సీత, జరా లక్ష్మి, యు.వీరబాబు, ఉల్లిగడ్డ నాగేశ్వరావు తదిరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సైనికులకు పెద్ద పండుగ మహానాడు:ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలనేది చంద్రబాబు ఆశయం
- ప్రజల సుఖశాంతుల ఆరోగ్యం కోసం పరితపించే వ్యక్తి సీఎం చంద్రబాబు
- యోగా తీర్మానం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన ఘటన
- విశాఖ వేదికగా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం
- తెలుగు జాతి శక్తిగా మారాలంటే యోగా అవసరమని నమ్మిన చంద్రబాబు
- యోగాకు పుట్టినిల్లు భరతఖండమే
- ఋగ్వేదంలో యోగా ప్రస్తావన ఉంది
- యోగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది
- ఏడుపదుల వయసులో ఆరోగ్యవంతమైన వ్యక్తిగా చంద్రబాబు
- సీఎం చంద్రబాబు ఆరోగ్య రహస్యం యోగానే
- మహానాడు సభలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**కడప, (ఆకాంక్ష):** తెలుగుదేశం పార్టీ సైనికులకు, కుటుంబ సభ్యులకు అతి పెద్ద పండుగ మహానాడుని, కడప గడ్డపై పెట్టిన మహానాడు చరిత్ర సృష్టించిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం కడపలో రెండవ రోజు మహానాడు సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు యోగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు ప్రజలందరూ ఉత్సవంలా, పండుగలా మహానాడు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగుజాతి మొత్తం ఆరాధించే వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ప్రగతి కోసం నిరంతరం పనిచేస్తూ, 47 ఏళ్ళు ప్రజా జీవితంలో నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, నిత్య కృషివలుడు, స్వర్ణాంధ్ర నిర్మాతగా చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రేరణతో చంద్రబాబు మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశా కిరణం యువ నాయకుడు మంత్రి లోకేష్ అని పేర్కొన్నారు. రాజకీయ సభలో యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన పేర్కొన్నారు. తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలి.. ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆరోగ్యవంతంగా ఉండాలని పరితపించే వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. యోగా ద్వారా మెరుగైన ఆరోగ్యం ఇస్తుందని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. యోగా మన భారతదేశంలోనే పుట్టిందని, 500 సంవత్సరాల క్రితం పుట్టి ఋగ్వేదంలో యోగాకు ప్రాముఖ్యత చాటుకుందన్నారు. దేశానికి యోగా ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందన్నారు. యోగా అంటే తలకిందులుగా వేలాడి తపస్సు చేయడమో.. లేకపోతే గట్టిగా ఊపిరిని బిగపట్టి ఉండడమో కాదన్నారు. యోగా అంటే మన శరీరానికి, మన ఆత్మకు, మన మనసుకు అనుసంధానం చేసే ఒక ప్రక్రియ అన్నారు. యోగా అనేది సంస్కృతంలో యుజ్ (%ఎబఱ%)అనే వదం ద్వారా ఉద్భవించిందన్నారు. %ఖజీ% అనగా కనెక్షన్ ఒక మనిషి మెదడుకి, శరీరానికి, ప్రజలకు ప్రకృతికి మధ్య సంబంధాన్ని పటిష్టపరుచుకోవడమే ఈ యోగ ప్రక్రియలో భాగం అన్నారు. 2014 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగ డే నిర్వహించాలని ఇంటర్నేషనల్ యోగా డే గా జూన్ 21 నిర్వహించాలని ఒక ప్రతిపాదన పెడితే ప్రపంచ దేశాలన్నీ అంగీకరించాయన్నారు. జూన్ 21 ని ఇంటర్నేషనల్ యోగా డే గా పాటిస్తున్నామన్నారు. ఉత్తర ధ్రువం నుంచి చూసినప్పుడు పగటి కాలం ఎక్కువగా సంవత్సరంలో రెండు రోజులే ఉంటే ఆది జూన్ 21 నే పగలు ఎక్కువగా ఉండే రోజుగా గుర్తించబడిందని, ఆరోజునే యోగా ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుపై అపారమైన నమ్మకంతో ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ యోగాడే ని విశాఖపట్నంలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఒక స్ఫూర్తిగా రగిల్చే గెలిచేలా జూన్ 21 వ తేదీన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నెలకొల్పే విధంగా ఐదు లక్షల మందితో సమక్షంలో యోగ విన్యాసనాలు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ విన్యాసనాలు చేసే విధంగా ఒక ప్రణాళిక బద్ధంగా దాన్ని తీసుకెళు తున్నారని వివరించారు. యోగా అనేది ఒక వ్యక్తి సంబంధించింది కాదని, ఒక ప్రజా ఉద్యమంలా ముందుకెళ్తేనే బాగుంటుందన్నారు. తెలుగుజాతి ఉజ్వలంగా ఎదగాలంటే ఒక శక్తివంతమైన తెలుగుజాతిగా మారాలంటే ఒక చైతన్యవంతమైన ఒక మంచి ధైర్వంతమైన జాతిగా నిలవాలంటే యోగ ఉపయోగపడుతుందని నమ్మిన వ్యక్తి మన నాయకుడు నారా చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం కూడా లక్ష్యాలు పెట్టుకుని 2030 యోగంధ్రప్రదేశ్ అని టార్గెట్ పెట్టుకుని, 10 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో యోగాన్ని బోధించే విధంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. అలాగే 1000 కి పైగా ప్రైమరీ హెల్త్ సెంటర్లలో యోగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తలంపుతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. లక్ష మంది యోగా శిక్షకులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రతి ఉదయం సూర్య నమస్కారం చేసుకున్నట్లయితే ఆరోజు శక్తివంతంగా ఉంటుందని వెల్లడించారు. యోగా అనేది మన ఆరోగ్యం కోసం శక్తివంతమైన జాతికి నిర్మాణం కోసం కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు దీనికి కంకణబద్దులు కావాలన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిగా, ఏడు పదుల వయసులో నిర్మలమైన మనసుతో చేసే పని ఏకాగ్రతతో శరీరంపై పట్టు ఉన్న వ్యక్తి శక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడిని చూస్తే మనకు కూడా ఒక వైబ్రేషన్ వస్తుంది ఆయన మాట్లాడిన, సంభాషణ కానీ ఆయన వ్యక్తిత్వం ఒక ప్రేరణ కలిగిస్తుందన్నారు. నిచ్చలమైన మనసు ఒక స్పష్టత కలిగిన ఆలోచనతో ఉన్నారంటే యోగా ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. అందుకే ఆయనకు అలాంటి శక్తి ఉందని ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



# నగర పాలక వార్డ్, సర్కిల్ స్థాయిలలో యోగాంధ్ర పోటీలు.

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర
- జూనియర్, యంగ్, సీనియర్ గ్రూప్ కేటగిరీల్లో పోటీలు




**విజయవాడ, (ఆకాంక్ష):** మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్, సర్కిల్ స్థాయి యోగా పోటీలు జరగనున్నాయని వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి, సర్కిల్ స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం కనకదుర్గ వారధి వద్దగల రివర్ ఫ్రంట్ పార్క్ లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని , నగర ప్రజలకు పిలుపునిచ్చారు.ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానిక యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10–18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19–35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా వార్డ్ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా %జఎషఎశీస్త్రుఱఅస్త్రత్ఖుఏస్త్రఖఅశ్రీ.షశీఎ% మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందని,తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు వివరాలను తెలియజేయాలి. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే షమీ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం పి వెంకట నారాయణ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# పర్చూరుఇంకొల్లు రహదారికి భూమి పూజ

- ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషితో రోడ్డుకు మహర్దశ
- పనులు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నేతలు
- ఎమ్మెల్యే ఏలూరికి ధన్యవాదాలు తెలిపిన నేతలు



**మార్టూరు, (ఆకాంక్ష)::** పర్చూరు– ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు ప్రభుత్వం మంజూరు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు మీద పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషిని కొనియాడారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు.ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో నిలిచిన రోడ్డు పనులను ప్రారంభమయ్యాయని ఆనందం చేశారు. ఎమ్మెల్యే ఏలూరి రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసి పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు పనులు నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల పక్షాన ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాలేరు రామకృష్ణ, బోడంపూడి సుబ్బారావు, బేతపూడి సురేష్, కృష్ణయ్య, గుంజి వెంకట్రావు, బోడావుల శివయ్య, శ్రీనివాసరావు, కొల్లూరి శివాజీ, చిలుకూరి శ్రీనివాసరావు, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లో నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు



**విజయవాడ, (ఆకాంక్ష):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర బుధవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులని, ఆయన ప్రజాసేవతో అపారమైన పేరు ప్రఖ్యాతులను సంతరించుకున్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రానికి చేసిన సేవలను మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజ్ సమస్యలపై చర్యలు:విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ, (ఆకాంక్ష)::** పొంగే భూగర్భ డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బాలాజీ నగర్, సిమెంట్ గోడౌన్ ప్రాంతం, కృష్ణలంక ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణలంక బాలాజీ నగర్ లో భూగర్భ డ్రైనేజ్ పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా, ఆ సమస్యను తీర్చేందుకు చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ట్రంక్ లైన్ రిపేరు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిమెంట్ గోడౌన్ వద్ద అమృత 2.0 పథకం ద్వారా 2.8 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఎటువంటి సమస్యలున్న తమకు తెలుపమన్నారు, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపండి:లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు భాను ప్రసాద్.



**చిలకలూరిపేట ,(ఆకాంక్ష):** తెనాలిలో గంజాయి మత్తులో పోలీస్ కానిస్టేబుల్ పై దాడి సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలను తీసుకొని నేరాలు జరగకుండా చూడాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. గంజాయి మత్తులో పోలీస్ కానిస్టేబుల్ పై రౌడీ షీటర్ అనుచరులు చేసిన దాడిని మాత్రమే డిపార్ట్మెంట్ సీరియస్ గా తీసుకుంటే సరిపోదని, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని అనేక కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయని విషయాన్ని గుర్తించి, గంజాయి క్రయవిక్రయాలను జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైనా వారు కుటుంబాలలో వృద్ధులైన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యని చావబాదుతున్న సంఘటనలు నిత్యం వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న అధిక కేసుల్లోనూ, రోడ్డు ప్రమాదాల్లోనూ మద్యం, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సేవించడం వలన జరుగుతున్నాయి అనేది జగమెరిగిన సత్యం అని అన్నారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరి కట్టేందుకు పోలీసులు ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని భాను ప్రసాద్ కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువతను సమన్వయం చేసుకొని వారిద్వారా సమాచారాన్ని సేకరించి మత్తు పదార్థాలను సరఫరా చేసే వారిపై ఉక్కు పాదాన్ని మోపాలని కోరారు. గంజాయి, నార్కొటిక్ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై కఠినచర్యలు చేపట్టాలని భాను ప్రసాద్ కోరారు.

## నేర ప్రవర్తన కల్గిన వ్యక్తులకు ప్రోత్సహించడం సిగ్గుచేటు:బి.శ్రీను నాయక్.

- సోషల్ మీడియా వేదికగా కులాల మధ్య చిచ్చుపెట్టడం మానుకోవాలి.
- రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పునరాలోచన చేయాలి.




**చిలకలూరిపేట, (ఆకాంక్ష):** తెనాలిలో ఐత నగర్ లో పలు కేసుల్లో ముద్దాయిలు, నేల ప్రవర్తన కలిగిన యువకులు గంజాయి మత్తులో పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేశారు. సంఘటనను దృష్టిలో పెట్టుకొని యువకులను రోడ్డుమీదకి తీసుకొచ్చి సీఐ రాములు నాయక్, రమేష్ బాబులు కొట్టడం జరిగింది. ఆ యువకుల పట్ల ఆయా ప్రాంతాల్లోని ప్రజలు వారు చేస్తున్నటువంటి కొన్ని పనుల వలన భయభ్రాంతుకు లోనే ఉన్నారు. కాబట్టి సిఐలు ప్రజల్లో ఉన్నటువంటి భయాందోళన తొలగించడం కోసం రోడ్డు మీదకు తీసుకువచ్చి కొట్టడం జరిగింది. దీనిపై కొన్ని రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాలు కులాన్ని ఆపాదించడమే కాకుండా, సోషల్ మీడియా వేదికగా కులం పేరుతో తిట్టి, కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా చూస్తున్నారని, వారి ఆలోచన విధానానికి పరాకాష్టకు నిదర్శనంగా తెలుస్తుందన్నారు. వాస్తవాలు అవాస్తవాలు తెలుసుకోకుండా అధ్యక్షులు బి. శ్రీను నాయక్ అన్నారు. పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లోని గల సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నేర ప్రవర్తన కలిగినటువంటి వ్యక్తుల కోసం మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. అటువంటి వ్యక్తులను శిక్షించడం తప్పు ఎలా అవుతుందని, మానవతా దృక్పథంలో ఆలోచన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో అటువంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారు అంటే వారు చేస్తున్నటువంటి నేరను ప్రోత్సహిస్తున్నట్లు అవుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలను తీసుకొని ఐతనగర్లో నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలని నాయక్ డిమాండ్ చేశారు

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**మచిలీపట్నం, (ఆకాంక్ష):** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సాధారణ తనిఖీల్లో భాగంగా ( బుధవారం 28-05-25 ) కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌను కు ఉన్న సీలును,అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎన్టీఆర్ చరిత నేటి తరతరాలకు స్ఫూర్తినిస్తుంది మార్గదర్శకంగా నిలుస్తుంది -మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు

**ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు.**



**చిలకలూరిపేట, (ఆకాంక్ష):** ఓమాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పార్టీ నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు,అనంతరం ర్యాలీగా వెళ్ళి 9వ వార్డు పరిధిలోనీ నెహ్రూ నగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కే బి రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్ లో షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు,తదనంతరం ఎన్. ఆర్. టి. సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, 27వ వార్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని 27 వ వార్డు నాయకులు కార్యకర్తలు విశ్వనాథ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగు సినిమాల్లో హీరోగా, ప్రజల హృదయాల్లో నేతగా నిలిచిన దివంగత నందమూరి తారకరామారావు 102వ జయంతిని దేశం ఘనంగా స్మరించుకుంటోందనీ అభిప్రాయపడ్డారు,చలన చిత్ర రారాజు గా రాజకీయ రంగంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలకు నాంది పలికిన దివంగత నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అని పలువురు వక్తలు కొనియాడారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో పార్టీ స్థాపించిన 13 నెలలకే అధికారం చేపట్టి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ,కిలో 2 రూపాయలకు బియ్యం పంపిణీ.పక్కా గృహాల నిర్మాణం చదువుకునే పిల్లలకు మధ్యాహ్నం భోజన పథకం తో పాటు జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తుల సమాన హక్కు లాంటి పేద ప్రజలకు ఉపయోగ పడే సంచలనమైన నిర్ణయాలను తీసుకొని రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ఆయన జయంతి నీ పురస్కరించుకొని పలువురు వక్తలు ప్రస్తావించారు. ఆయన చేసిన అద్భుతమైన పాత్రలు, ప్రజా సేవలో ఆయన చూపిన దార్శనికత, నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఆయన నాయకత్వం, సినిమా రంగంలో ఆయన చేసిన పాత్రలు, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. సమాజం పట్ల ఆయన దార్శనికతను నెరవేర్చడానికి చంద్రబాబు నాయుడు అచంచలమైన కృషి చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట ఎన్టీఆర్ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందని తెలిపారు,ఆయన బాటలోనే ఆయన తనయుడు యువ నేత లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తిని చంద్రబాబు నాయుడు పట్టుదలను పుణికి పుచ్చుకొని తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పుట్టిన ఈ తెలుగుదేశం పార్టీ కి రథ సారధిగా, పార్టీకి పట్టుకొమ్మలైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తన సారధ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను భవిష్యత్తు నాయకుడిగా ఇనుమడింప చేస్తారని ఆశాభావం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలక కార్యకర్తలు నాయకులు తర తరాలుగా ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు ఆశయాల సాధన కోసం కృషి చేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరీ సదాశివరావు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని , మున్సిపల్ ప్రతిపక్ష మాజీ నాయకుడు జమాల్ బాషా , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని, తూబాటి శ్రీహరి , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గ మల్లి సాంబశివరావు ,షేక్ అబ్దుల్ మజీద్ , షేక్ అజారుద్దీన్ ,మజారుద్దీన్ .మాధవ్ సింగ్.పూర్ణ సింగ్,రియాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజురునిసా బేగం ,కౌన్సిలర్లు జంగా సుజాత. కునాల ప్రమిల,బేరింగ్ మౌలాలి. నల్లమోతు సాంబశివరావు. మాజీ కౌన్సిలర్ మారుబోయిన శ్రీనివాసరావు, జానీ మేస్త్రి. ఐటీడీపీ పట్టణ అధ్యక్షుడు అమరామణి. ఐ టీడీపీ ప్రధాన ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టుపల్లి మాణిక్యాలరావు, ఫ్రాన్సిస్. బడే మియా .దాసు. బొల్లయ్య రూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి. తుబాడు గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు. నాయకులు. వివిధ హెూదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా పట్టణ మహిళా నాయకులు జరిన సుల్తానా. అమరా రమాదేవి, పోపురి లక్ష్మి. అనితా భాయి. తదితర తెలుగు మహిళా నేతలు పాల్గొని ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం విజయవంతం చేశారు, ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన 27 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సింహం సాయి, కందకట్ల శ్రీనివాసరావు, కొండెబోయిన మహేష్, సయ్యద్ అమీర్ భాష ,పూల మధు, షేక్ కాలేషావలి , అందెలా సుమంత్, షేక్ నాగురు బ్యాటరీ. సయ్యద్ జానీ. షేక్ జానీ మీసేవ. షేక్ నాగూర్. కోర్నపాటి వాసు. కాపారపు మణి. పూలపాటి సుబ్బు. కటారి సుధాకర్. మానేపల్లి సుధాకర్. అబ్దులా వరం శ్యామ్. రమేష్ సమీర్ చింటు యాషిన్ లకు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జీవితం నేటి తరానికి ఆదర్శం:జిల్లా కలెక్టర్

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం**





**మచిలీపట్నం, (ఆకాంక్ష):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లాస్థాయి వేడుకలను జిల్లాయంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, రాష్ట్ర శాసనసభ ఎథిక్స్ కమిటీ అధ్యక్షులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలసి మాజీ ముఖ్యమంత్రి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగినా ఎప్పుడూ కూడా దర్పాన్ని ప్రదర్శించలేదని, ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి పేద ప్రజల పక్షాన నిలిచారని కొనియాడారు. ఎన్టీఆర్ మేటి హీరోగా కొనసాగుతున్న రోజుల్లో తిరుపతి దర్శనానికి వెళ్లే భక్తులు, దర్శనం అనంతరం ఎన్టీఆర్ ను చూడడానికి మద్రాసులోని ఆయన నివాసానికి వెళ్లేవారని, వచ్చిన వారిని ఆయన నిరాశపరచకుండా ప్రతి ఒక్కరిని నిత్యం పలకరించి ప్రజల మనిషిగా పిలవబడ్డారని నాటి సంగతులను ఆయన గుర్తు చేశారు. పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేవలం ఫిలిం స్టార్ అయ్యుండటం ఒక్కటే కారణం కాదని, దానికి తోడు ఆయన ఆ రోజుల్లో సౌకర్యవంతంగా లేని రోడ్లలో చిన్నపాటి వాహనాల్లో ప్రయాణించి గ్రామ గ్రామానికి తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారని, ఎంతో శ్రమించి పట్టుదల, కృషితో ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత సామాన్య ప్రజల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, గ్రామాలలో కరణం వ్యవస్థను రద్దుచేసి గ్రామ రెవెన్యూ అధికారుల ఏర్పాటు, మహిళలకు ఆస్తిలో సమాన ఆస్తి హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో సుపరిపాలన అందించారన్నారు. సినిమా రంగం నుంచి రాజకీయరంగం వరకు ఆయన జీవితం ఎంతో ఆదర్శవంతమైనదని పేర్కొంటూ ఆయనకు వచ్చిన విజయం ఆయన చేసిన కృషి, పట్టుదల, శ్రమతోనే అది సాధ్యమైందని, నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని నిమ్మకూరు గ్రామంలో పుట్టి తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎన్టీఆర్ ఎప్పుడూ రాజకీయాన్ని రాజకీయంగా చూడలేదని, ప్రత్యర్థులను సాధించనూలేదని, వారిని స్నేహభావంతో చూశారని, గౌరవించి, ప్రేమించారని అలాంటి గొప్ప వ్యక్తిత్వం గల మహనీయుడని కీర్తించారు. తెలుగు భాష, తెలుగు జాతి గుర్తింపు కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి లక్ష్యాన్ని సాధించారన్నారు. తన సినిమాలతో ఎన్టీఆర్ సమాజంలో మంచిని ప్రేరేపించారని, జాతి చరిత్రను భావితరాలకు తెలియజేశారన్నారు. ఆయన సినిమాలకు ప్రభావితం కానీ వ్యక్తులు ఉండరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని, తాను చదువుకుంటున్న రోజుల్లో ఎన్టీఆర్ వీరాభిమాని అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో శివజ్యోతి విద్యాలయ నాట్య బృందం తదితర చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, అదేవిధంగా ఆంజనేయులు, లిఖిత బృందం ఆలపించిన భక్తి, దేశభక్తి ప్రబోధాత్మక గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రోషిత శ్రీవల్లిక అనే చిన్నారి కళ్ళకు గంతలు కట్టుకొని గుర్తింపు కార్డులు చదవటం, హాల్లో ప్రత్యేకంగా వ్యక్తులను గుర్తించడం, చూడకుండా బ్లాక్ బోర్డుపై చిత్రాన్ని గీయడం, సైకిల్ తొక్కడం వంటి గాంధార విద్య ప్రదర్శన ఆహుతులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలతో ఏర్పాటుచేసిన ఏవి డిస్ప్లేను అందరూ తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అవనిగడ్డ శాసనసభ్యులు, డిఆర్ఓ, బందరు ఆర్డిఓ తదితర అధికారులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవిత విశేషాలతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జెడ్పీ హాల్లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోని ప్రముఖ వ్యక్తులతో కలిసి ఉన్న ఫోటోలు, కుటుంబ, వ్యక్తిగత విశేషాలను తెలియజేసే ఛాయాచిత్ర ప్రదర్శనను అధికారులతో పాటు జయంతి వేడుకలకు విచ్చేసిన వారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి, జడ్పీ ఇన్చార్జ్ సీఈఓ ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు దిలీప్, వెంకటస్వామి, రెడ్ క్రాస్ సంస్థ సెక్రెటరీ శంకర్ నాథ్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం లో
# ఘనంగా అధ్యాత్మిక ధార్మిక, కార్యక్రమాలు

### నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేసిన సి హెచ్ శివాని శిష్య బృందం

**బాసర(ఆకాంక్ష న్యూస్) :** వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్థాప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగినవి. ముందుగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము ,కుంకుమార్చన , గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన మెదక్ వాస్తవ్యులు నటరాజ కళా తోరణం వ్యవస్థాపక అధ్యక్షులు



నాట్యాచార్యులు సి హెచ్ శివాని కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవ పురస్కార గ్రహీత సి హెచ్ శివాని సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ మాసోత్సవం ప్రతి నెలలో మూడవ ఆదివారము అనగా జూన్ 15 న భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 29 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని మరియు భీంగల్ వాస్తవ్యులు జవ్వాజి రాజేశ్వర్, భూమయ్య, సత్యనారాయణ, పల్లికొండ వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ ,నీల రాజేశ్వర్, ఉమాకాంత్ , మనీష్ తదితరులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారాని అంబికానాథ శర్మ తెలిపారు

# అన్నదమ్ముల పంచాయతీ:ఆర్ఐ 12 లక్షల లంచం డిమాండ్

**ఇబ్రహీంపట్నం (ఆకాంక్ష న్యూస్)** ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి ఉదంతం వెలుగులోకి వచ్చింది. భూ రికార్డుల్లో తమ పేరుపై భూమిని ఎక్కించుకోవాలన్న రైతుల కోరికను లాభదాయకంగా మార్చుకున్న ఆర్ఐ (రెవెన్యూ ఇన్స్పెక్టర్) అధిక లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.వివరాల్లోకి వెళ్తే, ఆదిభట్లకు చెందిన మ్మిడి శ్రీశైలం, ఇమ్మిడి బాలయ్య, ఇమ్మిడి ఐలయ్య అన్నదమ్ములకు సర్వే నంబర్ 355లో భూమి ఉంది. శ్రీశైలానికి 17 గుంటలు, బాలయ్యకు 17 గుంటలు కేటాయించగా, ఐలయ్య తన 17 గుంటల భూమిని విక్రయించాడు. అయితే భూమి పంపిణీలో తేడా ఉందని భావించిన శ్రీశైలం కుమారుడు బాలకృష్ణ, తమకు 7 గుంటల భూమి తక్కువగా వస్తోందని ఆరోపిస్తూ భూమిని తమ పేరుపై ఎక్కించాలని ప్రయత్నించాడు.ఈ నేపథ్యంలో ఆర్ఐ కృష్ణను బాలకృష్ణ సంప్రదించగా, భూమిని పాసుపుస్తకాలలో ఎక్కించేందుకు కృష్ణ రూ. 12 లక్షల లంచం డిమాండ్ చేశాడు. బాలకృష్ణ సంపన్నుడ కాకపోవడంతో చివరకు రూ. 9 లక్షలతో ఒప్పందం కుదిరింది. ఈ మేరకు 15 రోజుల క్రితం ఆ భూమిని అధికారిక రికార్డుల్లోకి ఎక్కించారు. అనంతరం లంచం మొత్తాన్ని ఇవ్వాలంటూ ఆర్ఐ కృష్ణ రైతులను వేధించడం ప్రారంభించాడు. తాను డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీవోకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందంటూ రైతులను బలవంతంగా డబ్బు ఇచ్చేందుకు ఒత్తిడి చేశాడు. ఇదంతా తట్టుకోలేని బాలకృష్ణ, ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనలతో బుధవారం నాడు కాపుకాసిన ఏసీబీ అధికారులు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కృష్ణను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ కేసులో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లపై కూడా ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ భూ రికార్డుల్లో పేర్లు ఎక్కించుకునే నిమిత్తం రైతులను లంచాల కోసం వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రాణహిత నదిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సవాల్...

### కోనప్ప హౌస్ అరెస్ట్ ▪ తుమ్మిడి హెట్టి వద్ద ఉద్రిక్తత, పోలీసులు భారీ బందోబస్తు...

**కౌటాల(ఆకాంక్ష న్యూస్):** కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నది ఒడ్డున జరుగనున్న బహిరంగ చర్చపై రాజకీయ వేడి రాజుకుంది. ఈ చర్చకు సంబంధించిన అంశంపై సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సవాల్‌కు పిలిచారు. ఈ సవాల్‌ను కోనప్ప స్వీకరించగా, బుధవారం ఉదయం ఆయన కాగజ్‌నగర్ నివాసం నుంచి తుమ్మిడి హెట్టి వైపు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే ముందస్తు సమాచారంతో పోలీసులు భారీగా మోహరించి కోనప్పను హౌస్ అరెస్ట్ చేశారు.కోనప్ప సోదరుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు నాయకులతో కలిసి తుమ్మిడి హెట్టి వైపు మోటార్ సైకిల్‌పై బయలుదేరగా, కౌటాల సీఐ ముత్యం రమేశ్ అతన్ని అడ్డుకున్నారు. ప్రాణహిత వద్దకు ఎవరినీ అనుమతించబోమని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. దీంతో కృష్ణారావు తన అనుచరులతో కలిసి తిరిగి కోనప్ప నివాసానికి వెళ్లారు.ఇదిలా ఉంటే, బీజేపీ మండల అధ్యక్షుడు కుంచాల విజయ్ పార్టీ కార్యకర్తలతో కలిసి తుమ్మిడి హెట్టి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో ప్రాజెక్టుపై కోనప్ప చేయకపోయిన పనులను నెపంగా చూపిస్తూ ఎమ్మెల్యే హరీశ్‌బాబు విమర్శించడం సరైంది కాదని పేర్కొన్నారు. బహిరంగ చర్చకు హాజరయ్యే సిద్ధత ఉన్నప్పటికీ పోలీసుల అడ్డంకులతో రాలేకపోయామన్నారు. అంతకుముందు ప్రాణహిత వద్దకు చేరుకున్న కోనప్ప మద్దతుదారులు ఎమ్మెల్యే హరీశ్‌బాబు వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కోనప్ప రాక అవసరం లేదని, తామే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పగలమని ధైర్యంగా వెల్లడించారు.




"దమ్ముంటే హరీశ్‌బాబే రావాలి" అంటూ సవాల్ విసిరారు. ఇదిలా ఉండగా, కోనప్ప నివాసంలో జరిగిన సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమరం మాంతయ్య మాట్లాడుతూ, "ఎమ్మెల్యే హరీశ్‌బాబు గత ఏడాదిన్నరలో ఒక్క అభివృద్ధి పనైనా చేశారు అనే ప్రశ్నకి సమాధానం లేదు. ప్రజల మధ్య ఉండే కోనప్ప కుటుంబాన్ని విమర్శించాలంటే ఆయన స్థాయికి రావాలి" అన్నారు.ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కోనప్ప మద్దతుదారులు, బీజేపీ కార్యకర్తలు బయటకు రావడంతో రెండు వర్గాలు ఎదురుపడకుండా ఉండేందుకు కౌటాల సీఐ ముత్యం రమేశ్ పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం: డీఈఓ మాధవి

**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అవసరం అని జిల్లా విద్యాధికారి (డీఈఓ) మాధవి తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాధవి మాట్లాడుతూ, "మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తూ ఎన్నో అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరిత చర్య. ముఖ్యంగా పేద, మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు దీనికి బలవుతున్నారు," అని అన్నారు.సైబర్ ట్రాఫికింగ్ రూపంలో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందని ఆమె తెలిపారు. మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. మాయమాటలు, ఉద్యోగాలు, సినిమా అవకాశాల పేరుతో పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్న దారుణ పరిస్థితిని ఆమె వెల్లడించారు.విద్యార్థినులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అక్రమ రవాణాను ప్రారంభ దశలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చని అన్నారు. అలాంటి వేధింపులకు గురైన మహిళలు టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 100, 1930, 181 నంబర్లలో సహాయం కోరవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిసిడిఒ కవిత, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ప్రజ్వల సంస్థ సభ్యుడు అంబర్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకి ఇచ్చిన హామీల అమలును జూన్ 2వ తేదీలోపు ప్రారంభించాలి




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, 6 గ్యారెంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగింది. ఆ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ విజయంలో ముఖ్య భూమికను పోషించడం జరిగింది. మీరు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తున్నందులకు ధన్యవాదములు. అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అద్యక్షుల్లు డాక్టర్ చిమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు డాక్టర్ చిమ శ్రీనివాస్ తిలిపారు. %వవ% సందర్బంగా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేర్సిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులు జారీ చేయాలి. సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాసంలలో 20% కోటా ఉద్యమకారులకు కేటాయించాలి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి తెలంగాణ సాంస్కృతిక విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పించి తెలంగాణ ఉద్యమ కళాకారులకి కేటాయించాలి.లితెలంగాణ ఉద్యమ నమస్కారాలతో... ఇటి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, వీరాస్వామి, కొంతం యాది రెడ్డి, జగన్ యాదవ్, సుదర్శన్ రావు, ఆర్కే భూపాల్, సుదర్శన్, శివ కుమార్ నేత, విష్ణువర్ధన్, శ్యామల, ప్రభు గుప్తా, రామ్ బాబు, నరేందర్ గౌడ్, చంద్ర శేఖర్, లక్ష్మణ్, గౌస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న రాజకీయాల్లోనే నాణ్యత లేదు: కెటిఆర్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న రాజకీయాల్లోనే నాణ్యత లేదని, నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అశాస్త్రీయ నివేదికలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' లో పోస్టు చేశారు. ఎన్డిఎస్ఎ నివేదికను ఎన్డీఎ నివేదిక అనడంలో తప్పులేదని చెప్పారు. శాస్త్రీయ వివరాలు లేకుండానే కాంగ్రెస్, బిజెపి ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్ని కుట్ర సిద్ధాంతాలు సృష్టించినా ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందని, కాళేశ్వరం తెలంగాణకు జీవధార, మాజీ సిఎం కెసిఆర్ ఒక దార్శనికుడని కెటిఆర్ పేర్కొన్నారు.

## నకిరేకల్‌లో రోడ్డు ప్రమాదం : బస్సు క్లీనర్ మృతి

**నల్గొండ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ విషాద ఘటన చందంపల్లి ఫ్లైఓవర్ సమీపంలోని నకిరేకల్ బైపాస్ వద్ద చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాసపూర్‌కు చెందిన చరణ్‌దాస్ (36) అనే వ్యక్తి అమ్మీస్ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సులో క్లీనర్‌గా పని చేస్తున్నాడు. జగదల్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే ఈ బస్సు మంగళవారం రాత్రి బయలుదేరింది. బుధవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో నకిరేకల్ బైపాస్ వద్ద బస్సు ప్రయాణికులను ఎక్కించేందుకు ఆగింది.ఈ సమయంలో ప్రయాణికుల లగేజీని బస్సు వెనుక భాగంలో పెట్టేందుకు చరణ్‌దాస్ వెనక్కి వెళ్లాడు. అదే సమయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం అతడిని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని తొలుత నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించి ఉదయం 7.30 గంటల ప్రాంతంలో చరణ్‌దాస్ మరణించాడు.ఈ ఘటనపై బస్సు డ్రైవర్ రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతున్నదని నకిరేకల్ ఎస్ఐ క్రిష్ణాచారి తెలిపారు.

## నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని ఢీ కొట్టిన లారీ

**నిజామాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని దుబ్బా ప్రాంతంలో బుధవారం ఉదయం దారుణ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన నడుచుకుంటున్న వృద్ధుడిని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం, దుబ్బా ప్రాంతానికి చెందిన సుంకరి నర్సయ్య (68) బుధవారం ఉదయం తన నివాసం నుండి నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వేగంగా వచ్చిన లారీ అతడిని ఢీకొట్టింది. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, పోలీసులకు సమాచారాన్ని అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇతర ప్రాంతాలలో ఉంటున్నారని, వారికి సమాచారం అందించామని ఎస్ఐ హరిబాబు తెలిపారు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖాన మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ప్రమాదానికి కారణమైన లారీని సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

## బూటకపు ఎన్ కౌంటర్ పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి...



**పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్):** గత 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరొక 26 మంది మావోయిస్టులు మృతి చెందారని, ఈ సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయవిచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదన కుమారస్వామి డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం పౌర హక్కుల సంఘం, విరసం, ప్రజాఫ్రంట్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సహా పలు ప్రజా సంఘాల నాయకులు నిరసన ప్రదర్శించారు. "ఆపరేషన్ కగారును నిలిపివేయండి" అంటూ పోస్టర్లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మాదన కుమారస్వామి మాట్లాడుతూ, "బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులే కాదు, ఆదివాసీలను కూడా అతి కిరాతకంగా హత్య చేస్తోంది" అని ఆరోపించారు. మృతులైన నంబాల కేశవరావుతో పాటు మిగిలిన 26 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులున్నా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం అవి ఉల్లంఘిస్తూ మృతదేహాల అప్పగింపును అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని, మృతదేహాలను కుటుంబాలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గాండ్ల మల్లేశం, బొడ్డుపల్లి రవి, బొంకూర్ లక్ష్మణ్, పులిపాక రవీందర్, గుమ్మడి కొమురయ్య, మార్వాడి సుదర్శన్, కల్లెపెల్లి అశోక్ శ్రావణ్, సుచరిత, సంతోషిని, బాలసాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లాలో రూ.4 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



**భద్రాద్రి కొత్తగూడెం(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి వాడకం మాత్రం ఆగడంలేదు. తాభాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

**హైదరాబాద్,మే28 (ఆకాంక్ష):** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానష్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

**భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు • పాలకలు చిత్తశుద్ది లోపంతో ప్రజలకు అవస్థలు**

**ముంబై,మే28 (ఆకాంక్ష):** ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపో తున్నాయి. ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేందప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం... ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం.

# తమిళంలో నుంచే కన్నడ పుట్టింది
# కమలహాసన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కన్నడిగులు

**కమల్‌కు కన్నడ చరిత్ర తెలియదంటూ సిఎం సిద్దరామయ్య విసుర్లు**

**బెంగళూరు, మే 28 (ఆకాంక్ష):** తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల సందర్భంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలపై కన్నడిగులు మండిపడు తున్నారు. తాజాగా ఈ వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ మేరకు నటుడి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కన్నడ పుట్టుకకు తమిళంతో సంబంధం లేదని పేర్కొన్నారు. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని వ్యాఖ్యానించారు. కమల్ హాసన్‌కు ఆ విషయాలన్నీ తెలియవంటూ ఎద్దేవా చేశారు. కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు. 'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని



చెప్పా. మీ భాష (కన్న) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు.

# వర్షం కారణంగా వంతెనలో యువకుడు గల్లంతు



**ఆదిలాబాద్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. ఈ క్రమంలో ధర్మం వంతెన దాటి వెళ్లే ప్రయత్నంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండ్డే దత్తు (30) అనే యువకుడు గల్లంతయ్యాడు. ఆదిలాబాద్ నుంచి స్వగృహానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా వంతెన దాటే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం ఇంటికి రాకపోవడంతో బంధువులు వెతికేందుకు వెళ్లి చూడగా వంతెన వద్ద దత్తు మోటార్ సైకిల్‌ను గుర్తించారు. ప్రస్తుతం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

# ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో బాలికల సాధికారత...



**జ్యోతినగర్, ఆకాంక్ష న్యూస్:** ఎన్టీపీసీ సీఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో బాలికల సాధికారతను లక్ష్యంగా వేసవి కాలంలో నిర్వహిస్తున్న గర్ల్స్ ఎంపవర్‌మెంట్ మిషన్ (%+జువీ%) వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. జ్యోతినగర్ టౌన్షిప్‌లోని కాకతీయ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో బాలికలు తమ ప్రతిభను నాట్య ప్రదర్శనలు, పాటలు, ప్రసంగాలు, స్కిట్లు, యోగా, కరాటే వంటి విభిన్న కృషిలో కనబరిచి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి సంయుక్త మహిళా సమితి సీనియర్ సభ్యురాలు సునీత జైకుమార్ శ్రీనివాసన్, దక్షిణ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు రంజనా దువా ముఖ్య అతిథులుగా హాజరై బాలికల ప్రదర్శనలను తిలకించారు.అతిథులు బుధవారం వర్క్‌షాప్‌ను సందర్శించి తరగతులు, భోజన గదులు, బాలికల విద్యాభ్యాస పద్ధతులను సమీక్షించారు. వర్క్‌షాప్‌లో రోజువారీ జరిగే కార్యకలాపాలపై ప్రశంసలు గుప్పించారు. బాలికల సాధికారతపై ప్రత్యేకంగా మాట్లాడిన వారు, ఈ మిషన్ ద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే వాతావరణ పరిరక్షణలో భాగంగా వర్క్‌షాప్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు విద్యతో పాటు ప్రకృతిని ప్రేమించడంలాంటి విలువల్ని బాలికల్లో నాటాలని సూచించారు.

# అప్పుల భారం భరించలేక రైతు ఆత్మహత్య...

**జగిత్యాల(ఆకాంక్ష న్యూస్) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిరిపురం శ్రీహరి (47) అనే వ్యక్తి బుధవారం ఉదయం అప్పుల భారం తాళలేక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ మేరకు రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు వెల్లడించిన వివరాల ప్రకారం %-% శ్రీహరి గత కొంతకాలంగా అప్పుల ఒత్తిడితో శారీరకంగా తీవ్రంగా బాధపడుతున్నాడు. అప్పులు తీర్చలేనేమోనన్న ఆందోళనతో జీవితంపై విరక్తి చెందాడని పోలీసులు తెలిపారు. దీంతో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.వెంటనే అతడిని గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు సహకారంతో జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ శ్రీహరి పరిస్థితి విషమించి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.ఈ ఘటనపై మృతుడి భార్య సిరిపురం అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

# పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదు

**తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్**



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకోమని తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇకపై..తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అనుమతి తప్పనిసరి** పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.

# రాజ్యసభకు కమల్ హాసన్.. ప్రకటించిన సిఎం స్టాలిన్



**చెన్నయ్(ఆకాంక్ష న్యూస్) :** హీరో, మక్కన్ నీది మయ్యమ్ పార్టీ అధ్యక్షుడు కమలహాసన్‌ను రాజ్యసభకు వెళ్లనున్నారు. తమ రాజ్యసభ అభ్యర్థిగా కమల్ హాసన్ పేరును అధికార పార్టీ డీఎంకె ప్రకటించింది.2024 ఎన్నికల సమయంలో డిఎంకె పార్టీతో కమల్ పొత్తు పెట్టుకున్నారు. ఇందులో భాగంగా చేసుకున్న ఒప్పందం ప్రకారం 4 రాజ్యసభ సీట్లలో ఒక సీటును కమలహాసన్ మక్కల్ నీది మయ్యం(ఎంఎన్ఎం) పార్టీకి ఇచ్చేందుకు డిఎంకె అధినేత, సిఎం స్టాలిన్ అంగీకరించారు. దీంతో కమల్ హాసన్ ను రాజ్యసభకు పంపించాలని డిఎంకె పార్టీ నేతలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలుస్తోంది. కమల్ తోపాటు మరో ముగ్గురిని కూడా రాజ్యసభ అభ్యర్థులుగా ఆ పార్టీ ప్రకటించింది.